



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






సంపుటి :04 సంచిక : 342 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ ఆదివారం జులై 06 2025

## కన్నడ భాషపై మాట్లాడొద్దు..

### - కమల్ హాసన్‌ను ఆదేశించిన కోర్టు

ప్రముఖ సినీ నటుడు, లోకనాయకుడు కమల్ హాసన్‌కు బెంగళూరు సివిల్ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కన్నడ భాష లేదా సంస్కృతి గౌరవానికి భంగం కలిగించేలా ఇకపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని ఆయన్ను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గత నెలలో తన 'థగ్ లైఫ్' సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా కమల్ హాసన్ మాట్లాడుతూ "కన్నడ భాష తమిళం నుంచే పుట్టింది" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు కర్ణాటకలో తీవ్ర దుమారాన్ని రేపాయి. పలు కన్నడ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కమల్ క్షమాపణ చెప్పడానికి నిరాకరించడంతో వివాదం మరింత ముదిరి, కర్ణాటకలో 'థగ్ లైఫ్' సినిమా విడుదల కూడా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు మహేశ్ వూరాలా.. కమల్ వ్యాఖ్యలపై బెంగళూరు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన అడిషనల్ సిటీ సివిల్ అండ్ సెషన్స్ జడ్జి ఎన్.ఆర్. మధు.. కన్నడ భాష,



సాహిత్యం, భూమి, సంస్కృతికి వ్యతిరేకంగా ఎలాంటి ప్రకటనలు చేయకుండా కమల్‌పై ఆంక్షలు విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అంతేగాక ఆగస్టు 30న జరగనున్న తదుపరి విచారణకు కమల్‌ను వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశిస్తూ సమన్లు కూడా జారీ చేశారు.

## మనుషుల్ని చంపడమే ఆయన పని:

### పుతిన్‌పై ట్రంప్ ఆగ్రహం

-ట్రంప్, పుతిన్ మధ్య విఫలమైన శాంతి చర్చలు
-పుతిన్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన డొనాల్డ్ ట్రంప్
-యుద్ధ విరమణ ప్రతిపాదనను తిరస్కరించిన రష్యా
-చర్చలు ముగిశాక ఉక్రెయిన్‌పై పెరిగిన దాడులు



2

## కొందరి చేతుల్లోనే సంపద ఉండకూడదు

-దేశంలో సంపద వికేంద్రీకరణ జరగాలన్న గడ్కరీ-ఇది అత్యవసరమని స్పష్టం చేసిన కేంద్ర మంత్రి
-నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు -వ్యవసాయం, తయారీ రంగాలపైనా ప్రస్తావన
-మౌలిక సదుపాయాల్లో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంపై చర్చ

దేశంలో సంపద వికేంద్రీకరణ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. సంపద కొందరి చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా చూడాలని, అది అందరికీ చేరేలా చర్యలు తీసుకోవడం అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న గడ్కరీ దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. దేశాభివృద్ధిలో వ్యవసాయ రంగం, తయారీ పరిశ్రమల ప్రాధాన్యతను నొక్కి చెప్పారు. అదేవిధంగా, పన్నుల విధానం, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) వంటి విషయాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ అంశాలపై చర్చిస్తూనే,



ఆర్థిక అసమానతలను తగ్గించడానికి సంపద వికేంద్రీకరణే సరైన మార్గమని ఆయన సూచించారు. దేశంలో పేదలు పెరుగుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సంపద కొద్దిమంది చేతుల్లో పోగుపడుతోందని వ్యాఖ్యానించారు

## చంద్రబాబు పాలనలో వ్యవస్థలన్నీ గాడిన పడుతున్నాయి: - కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

-నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' ప్రారంభం



2

### అమరావతికి మరో 20 వేల ఎకరాలు...

## సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్

-సీఎం చంద్రబాబు నివాసంలో ముగిసిన సీఆర్డీఏ 50వ సమావేశం
-రాజధానిలో అదనంగా 20,494 ఎకరాల భూ సమీకరణకు ఆమోదం
-హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లకు ఆర్ఎఫ్‌పీ పిలిచేందుకు గ్రీన్ సిగ్నల్
-నగరంలో నాలుగు కొత్త కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఓకే
-నిర్మాణ పనుల కోసం ఇసుక డ్రెడ్జింగ్‌కు సీఆర్డీఏకు అనుమతి

2

గోపీచంద్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ అకాడెమీ సహా 16 సంస్థలకు భూ కేటాయింపులు

రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాజధాని పరిధిలో అదనంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) అథారిటీ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో జరిగిన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో మొత్తం 7 ప్రధాన అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేశారు. ఇందులో భాగంగా అమరావతి, తుళ్లూరు మండలాల్లోని ఏడు గ్రామాల్లో



కలిపి మొత్తం 20,494 ఎకరాల భూమిని సమీకరించాలన్న ప్రతిపాదనకు అథారిటీ పచ్చజెండా ఊపింది.

## ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు..

గోయల్ గుండెలు బాదుకుంటారు: రాహుల్ గాంధీ

-జులై 9 గడువులోగా భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై తీవ్ర చర్చలు
-గడువుల కోసం ఒప్పందాల్లో తొందరపడబోమని స్పష్టం చేసిన కేంద్రం

2



## తెలంగాణ బీజేపీ పగ్గాలు చేపట్టిన ఎన్. రామచందర్‌రావు

బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా సీనియర్ నేత ఎన్. రామచందర్‌రావు శనివారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన నేతలు, ఆయన్ను గజమాలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు రామచందర్‌రావు తన నివాసం నుంచి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే ముందు ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సరస్వతీ దేవి ఆలయంలో, చారిత్రక చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకున్నారు.




### మహిళలు, పిల్లల భద్రతకే

## మా ప్రభుత్వం పెద్దపీట

చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారికి అత్యంత కఠినమైన శిక్షలు తప్పవని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో శనివారం "లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత" అనే అంశంపై నిర్వహించిన ఒక సదస్సులో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులపై జరిగే లైంగిక హింసను సమాజంలో ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. బాధితులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. వాటి ద్వారా బాధితులకు పూర్తి భద్రత, సహకారం అందిస్తున్నామని వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రజలు, ముఖ్యంగా యువత సోషల్ మీడియా వాడకం విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ కీలకమైన సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నత పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ సోదరుడు నేహాల్ మోదీ యూఎస్ లో అరెస్ట్

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రూ.13,578 కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణం కేసులో భారత దర్యాప్తు సంస్థలకు భారీ విజయం లభించింది. ఈ కేసు సూత్రధారి, పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడు నీరవ్ మోదీ సోదరుడు నెహాల్ మోదీని అమెరికా అధికారులు అరెస్ట్ చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) చేసిన అప్పగింత అభ్యర్థన మేరకు ఈ అరెస్ట్ జరిగింది. జూలై 4న నెహాల్ మోదీని అదుపులోకి తీసుకున్నట్టు అమెరికా న్యాయశాఖ భారత అధికారులకు అధికారికంగా తెలియజేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద, అలాగే నేరపూరిత కుట్ర ఆరోపణల కింద నెహాల్‌ను భారత్‌కు అప్పగించే ప్రక్రియను ప్రారంభించినట్టు యూఎస్ ప్రాసిక్యూషన్ వెల్లడించింది. ఈ కేసులో తదుపరి విచారణ జూలై 17న జరగనుంది. ఆ సమయంలో నెహాల్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా, దానిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామని యూఎస్ ప్రాసిక్యూషన్ స్పష్టం చేసింది.పీఎన్‌బీ కుంభకోణంలో నెహాల్ మోదీ పాత్ర చాలా కీలకమని భారత దర్యాప్తు సంస్థలు మొదటి నుంచి ఆరోపిస్తున్నాయి. నీరవ్ మోదీ అక్రమంగా సంపాదించిన వేల కోట్ల రూపాయలను డొల్ల కంపెనీల ద్వారా విదేశాలకు తరలించడంలో నెహాల్ సహాయం చేసినట్టు ఈడీ దర్యాప్తులో తేలింది. సుమారు 50 మిలియన్ డాలర్లను రెండు కంపెనీల ద్వారా అందుకుని, వాటిని మనీ లాండరింగ్‌కు ఉపయోగించినట్టు ఆధారాలున్నాయి. కుంభకోణం బయటపడిన తర్వాత దుబాయ్‌లో కీలకమైన డిజిటల్ సాక్ష్యాలైన మొబైల్ ఫోన్లు, సర్వర్‌ను నెహాల్ ధ్వంసం చేశాడని కూడా ఆరోపణలు ఉన్నాయి.బెల్జియం పౌరసత్వం కలిగిన నెహాల్ మోదీ, అతని సోదరుడు నీషల్‌పై భారత ఏజెన్సీల విజ్ఞప్తి మేరకు ఇంటర్‌పోల్ ఇప్పటికే రెడ్ నోటీసులు జారీ చేసింది. ప్రస్తుతం ఈ కేసులో ప్రధాన నిందితుడైన నీరవ్ మోదీ యూకే జైల్లో ఉండగా, మరో నిందితుడు మెహుల్ చోక్సీ ఆంటిగ్వాలో అప్పగింత ప్రక్రియను ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు నెహాల్ అరెస్ట్‌తో ఈ కేసు విచారణ మరింత వేగవంతం కానుంది.

# మనుషుల్ని చంపడమే ఆయన పని:

ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలువరించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రయత్నాలు మరోమారు విఫలమయ్యాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో జరిపిన చర్చల్లో ఎటువంటి పురోగతి లేకపోవడంతో ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పుతిన్‌పై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఇరువురు నేతలు దాదాపు గంటసేపు ఫోన్‌లో సంభాషించారు. ఈ చర్చల అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ, “పుతిన్ మారరు. ఆయనకు మనుషులను చంపుతూనే ఉండాలని ఉంది. ఇది ఏమాత్రం మంచిది కాదు” అంటూ ఆగ్రహం వెలిబుచ్చారు. “ఈ రోజు మా చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. ఉక్రెయిన్ విషయంలో నేను ఏమాత్రం సంతృప్తిగా లేను” అని తన నిరాశను వ్యక్తం చేశారు.తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ చేసిన సూచనను పుతిన్ తిరస్కరించినట్లు ఆయన సహాయకుడు యూరీ ఉషకోవ్ ధృవీకరించారు. యుద్ధంలో తమ లక్ష్యాలను సాధించేందుకే కట్టుబడి ఉన్నామని రష్యా స్పష్టం చేసింది. అయితే, దౌత్యపరమైన పరిష్కారానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఈ ఫోన్ కాల్ ముగిసిన కొద్దిసేపటికే రష్యా సేనలు ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తో పాటు మరో 13 నగరాలపై భీకర దాడులకు దిగడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపన కోసం ట్రంప్, పుతిన్ మధ్య చర్చలు జరగడం ఇది ఆరోసారి.

# చంద్రబాబు పాలనలో వ్యవస్థలన్నీ గాడిన పడుతున్నాయి: కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రజలతో నేరుగా మమేకమయ్యే లక్ష్యంతో టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన తన నియోజకవర్గ పరిధిలోని స్టోన్ హౌస్ పేటలో పర్యటించారు. సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. ప్రజల సమస్యలను ఓపికగా వింటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ పాలనా విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించారు. అయితే, చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పరిస్థితుల్లో మార్పు వస్తోందని, వ్యవస్థలన్నీ క్రమంగా గాడిలో పడుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కోటంరెడ్డి నిన్న కూడా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. నిన్న నెల్లూరు రూరల్ 34వ డివిజన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

## అమరావతికి మరో 20 వేల ఎకరాలు...

# సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్

దీంతో పాటు, రాజధానిలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. మందడం, రాయపూడి, పిచుకలపాలెం వంటి ప్రాంతాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లు, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఆసక్తి వ్యక్తీకరణ (ఆర్ఎఫ్‌పీ) పిలిచేందుకు అనుమతించారు.అంతేకాకుండా, అమరావతిలో నిర్మించనున్న ఫైవ్‌స్టార్ హోటళ్లకు సమీపంలో నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్లను నిర్మించే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. రాజధాని నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా చూసేందుకు, ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. రానున్న రెండేళ్లలో నిర్మాణాలకు 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు.కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ క్రికెట్ అకాడెమీ, కిమ్స్ హాస్పిటల్ సహా 16 ప్రముఖ సంస్థలకు 65 ఎకరాల భూమిని కేటాయించేందుకు కూడా సీఆర్డీఏ అంగీకరించింది. వీటితో పాటు రాజధానిలోని ఈ-15 రహదారిపై ఆరు లేన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు కూడా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# వినాయక ప్రతిమ బహుకరణ

గుడ్లూరు, అ

గుడ్లూరు మండలం చెమిడిదపాడు గ్రామ బస్టాండ్ వద్ద నిర్మాణం లో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవాలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణ పూజా కార్యక్రమంలో పంచామృత అభిషేక పూజలో పూజలందుకోవడానికి వినాయకుడి ప్రతిమను బహుకరించారు.కందుకూరు వాస్తవ్యులు శికాకొల్లు వెంకట సుబ్బారావు, గౌరమ్మ ,సూర్య పవన్ కుమార్ లు, 2,713/ రూపాయలు వెండి వినాయక ప్రతిమను ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావుకు అందజేయడం జరిగింది. గొల్ల పద్మావతి , సికాకొల్లు వెంకట సుబ్బారావు కుటుంబ సభ్యులు ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు.వారికి ఆ సీతారామ లక్ష్మణ భరత శత్రుఘ్న సహిత శ్రీ సువర్చలా పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ట్రస్టు తరఫున కృతజ్ఞతలు. తెలిపారు.

# నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవాల ముగింపు కార్యక్రమం

### హాజరు కానున్న కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి, రెడ్ క్రాస్ రాష్ట్ర ప్రతినిధులు

కావలి,



జూన్ 14 వ తేదీ నుండి నిర్వహిస్తున్న ప్రపంచ రక్తదాతల దినోత్సవాల ముగింపు సభ ఆదివారం నిర్వహిస్తున్నట్లు కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. వాయినందన ప్రెస్ రోడ్డులోని శ్రీనివాసం కల్యాణ వేదిక లో జరిగే ఈ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, రెడ్ క్రాస్ రాష్ట్ర కోశాధికారి పి రామచంద్రరాజు, జిల్లా చైర్మన్ వాకాటి విజయకుమార్ రెడ్డి, ఐయంఏ, రోటరీ క్లబ్ ప్రతినిధులు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని, కావలి రెడ్ క్రాస్ అధ్యక్షులు, ఆర్డీఓ యం సన్నీ వంశీకృష్ణ అధ్యక్షత వహిస్తారని రవిప్రకాష్ తెలిపారు. గత వారం రోజులుగా నిర్వహించిన సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతి ప్రధానం, ఉత్తమ రక్తదాతలు, రక్తదాన ప్రేరేపకులకు సత్కారంలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. పట్టణ ప్రజలు, సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రక్తదాన శిబిరాల నిర్వాహకులు పాల్గొనాలని రవిప్రకాష్ విజ్ఞప్తి చేశారు.

# ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు.. గోయల్ గుండెలు బాదుకుంటారు:

అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని, ఈ విషయంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప ఏమీ చేయలేరని ఆయన వ్యాఖ్యానించారు. తన మాటలను రాసిపెట్టుకోవాలంటూ సవాల్ విసిరారు.మూడు నెలల క్రితం భారత్‌పై అమెరికా 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సుంకాల సస్పెన్షన్ గడువు జులై 9తో ముగియనుండటంతో ఆలోగా ఓ వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఈ విమర్శలపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠమైన విధానాలను అనుసరిస్తోందని స్పష్టం చేశారు. గడువులను చూసి కీలక ఒప్పందాలపై తొందరపడబోమని, ఇరు దేశాలకూ ప్రయోజనం చేకూరితేనే ముందుకెళ్తామని ఆయన తెలిపారు.ఈ ఒప్పందంలో భాగంగా వస్త్రాలు, ఆభరణాలు, రొయ్యలు, ప్లాస్టిక్స్ వంటి ఉత్పత్తులపై సుంకాల మినహాయింపును భారత్ కోరుతోంది. మరోవైపు ఎలక్ట్రిక్ వాహనాలు, పారిశ్రామిక వస్తువులు, పాడి ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది.అయితే, పాడి, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గిస్తే దేశీయ రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళనల నేపథ్యంలో ఆ డిమాండ్లకు భారత్ అంగీకరించడం లేదు. ఇప్పటికే చర్చల నిమిత్తం అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగిరావడంతో జులై 9లోగా ఓ మధ్యంతర ఒప్పందం కుదిరే అవకాశం ఉందని సమాచారం.

# సొంతశాఖ నుంచి ఆసుపత్రికి నిధులు కేటాయించలేని అసమర్థుల్ని భరించలేకే...ప్రజలు తిరస్కరించారు : ప్రత్తిపాటి.

- గతంలో వైద్యారోగ్యమంత్రిగా పనిచేసిన మాజీ అవినీతిమంత్రి ఆసుపత్రికి రూపాయి కేటాయించలేదు : ప్రత్తిపాటి
- చిలకలూరిపేట 100 పడకల ఆసుపత్రి అభివృద్ధికి 2014-19లో టీడీపీ ప్రభుత్వం రూ.15 కోట్లు కేటాయించింది.: ప్రత్తిపాటి
- మరలా ఇప్పుడు కూటమిప్రభుత్వ సహకారంతో రూ.10కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టాం : ప్రత్తిపాటి.
- రూ.10 కోట్లతో ఆసుప్రతిలో మౌలిక వసతుల కల్పనతో పాటు, పరికరాల కొనుగోలు : ఎంపీ లావు









అక్షర విజేత చిలకలూరిపేట

గత ప్రభుత్వంలో నియోజకవర్గం నుంచి వైద్యారోగ్యశాఖమంత్రిగా పనిచేసిన మాజీ అవినీతి మంత్రి స్థానిక 100 పడకల ఆసుపత్రిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, 2014-19లో టీడీపీ ప్రభుత్వం కేటాయించిన రూ.15కోట్లు తప్ప, గతపాలకులు రూపాయి కేటాయించలేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి..ఎంపీ లావు కృష్ణదేవరాయలతో కలిసి శనివారం స్థానిక 100 పడకలఆసుపత్రిలో రూ.10కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధిపనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో మాట్లాడి, సమస్యలపై ఆరాతీశారు. రోగులను అడిగి వైద్యసేవలు అందుతున్న తీరును తెలుసుకున్న ఎమ్మెల్యే..ఎంపీలు అనంతరం విలేకరులతో మాట్లాడారు

2014-19లో టీడీపీ కేటాయించిన 15కోట్లు తప్ప, గత పాలకులు రూపాయి ఇవ్వలేదు

చిలకలూరిపేట నియోజకవర్గంతో పాటు పక్కన ఉండే పర్చూరు అద్దంకి నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగపడే ప్రధాన ఆసుపత్రిని గతపాలకులు పూర్తిగా నిర్లక్ష్యంచేశారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధికి రూ.15కోట్లు కేటాయిస్తే, గత ప్రభుత్వం రూపాయి ఇవ్వలేదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధి, మాజీ అవినీతి మంత్రి, సొంతశాఖ నుంచి ఆసుపత్రి అభివృద్ధికి నిధులు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. అంతటి అసమర్థులు కనుకనే ప్రజలు వారిని తిరస్కరించి, పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించారని ప్రత్తిపాటి చెప్పారు. వైద్యారోగ్యమంత్రి సత్యకుమార్, ఆశాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు చొరవతో ప్రభుత్వం రూ.10కోట్లు మంజూరుచేసిందని, ఆ నిధులతో నేడు ఆసుపత్రి కాంపౌండ్ వాల్, ముఖ్యమైన పరికరాల కొనుగోలు, షెడ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. పనుల్ని త్వరితగతిన పూర్తిచేసి, త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మూడు నియోజకవర్గాలకు కీలకమైన ఆసుపత్రిని 100 పడకల నుంచి 300 పడకలకు పెంచి, మెడికల్ కాలేజీ ఏర్పాటుచేసే దిశగా ప్రభుత్వంతో చర్చిస్తామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

రూ. 10 కోట్లతో రోగులకు అవసరమైన పరికరాలు.. మౌలిక వసతులు కల్పించనున్నాం : ఎంపీ లావు

ఆసుపత్రిలోని పలు ప్రధాన విభాగాలకు అవసరమైన పలు పరికరాలు సమకూర్చడంతో పాటు, ఇతర మౌలికవసతుల కల్పనకు రూ.10కోట్లు వెచ్చించనున్నట్టు ఎంపీ లావు కృష్ణదేవరాయలు తెలిపారు. ఆసుపత్రి పాత భవనంలో చిన్నచిన్న మరమ్మతులు ఉన్నాయని, అవికూడా త్వరలోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కూటమిప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అడిగిన వెంటనే ఆసుపత్రి అభివృద్ధికి మంత్రి సత్యకుమార్ నిధులు కేటాయించారని ఎంపీ స్పష్టంచేశారు.

కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, కందుల రమణ, ముప్పాళ హనుమంతరావు,ముల్లా కరిముల్లా, మురకొండ మల్లిబాబు, మారెళ్ళ ఇందిరా, ఆసుపత్రి కమిటీ సభ్యులు తదితరులున్నారు.

# పేదరికం లేని సమాజం కోసమే ముఖ్యమంత్రి పీ-4కు శ్రీకారం చుట్టారు : ప్రత్తిపాటి.



**- గ్రామాలకు చెందిన ఎన్నారైలతో స్థానిక నాయకులు సమన్వయం చేసుకొని, పీ-4ను విజయవంతం చేయాలి :ప్రత్తిపాటి.**

**- 9,800 బంగారుకుటుంబాల్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా అధికారులు, నాయకులు పనిచేయాలి : ప్రత్తిపాటి**

అక్షర విజేత చిలకలూరిపేట
పేదరికం లేని సమాజమే లక్ష్యంగా.. పేదల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేందుకు కూటమిప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వినియోగిస్తోందని, పీ-4 లో భాగంగా తొలిదశలో 15లక్షల కుటుంబాల్ని ఆర్థికంగా బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి సంకల్పించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఆయన బంగారు కుటుంబాల ఎంపిక, మార్గదర్శుల పాత్ర : ప్రభుత్వ విధివిధానాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**పేద కుటుంబాల్ని ఆదుకునే మార్గదర్శుల ఎంపికపై దృష్టి పెట్టండి...**

పీ-4లో భాగంగా ప్రభుత్వం ఇప్పుటికే నియోజకవర్గంలో 9,800 కుటుంబాలను గుర్తించిందని, ఆ కుటుంబాలకు అండగా నిలిచే మార్గదర్శుల ఎంపికపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. కనీస అవసరాలైన విద్యుత్.. గ్యాస్... వంటివికూడా లేని కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని, వాటికి మెరుగైన సౌకర్యాలు అందించిడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. పేద కుటుంబాల్లో చదువుకునే పిల్లలుంటే వారికి ఆర్థిక సాయం నిరుద్యోగులుంటే ఉద్యోగ కల్పన, వ్యాధిగ్రస్తులుంటే వారికి నాణ్యమైన వైద్యం అందించడం, సదరు కుటుంబాల ఆదాయ పెంపునకు చేయూత ఇవ్వడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా వికసిత్ చిలకలూరిపేట సాధన దిశగా అధికారులు సరైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రత్తిపాటి ఆదేశించారు.

**స్థానిక నాయకత్వం ఎన్నారైలు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. పేద కుటుంబాల్ని ఆర్థికంగా బలోపేతం చేయాలి.**

ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల పేద కుటుంబాల్ని పీ-4 పరిధిలో చేర్చి, వాటిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్న దిశగా కూటమిప్రభుత్వం అడుగులేస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. ఇప్పటికే గ్రామాలకు చెందిన పలువురు ఎన్నారైలు తమ ఉదారత చాటుకుంటున్నారని, గ్రామ.. మండల నాయకులు వారితో మాట్లాడి, పేద కుటుంబాల్ని అక్కున చేర్చుకునేలా చూడాలన్నారు. అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ, కూటమిపార్టీల శ్రేణులు నియోజకవర్గంలోని 10వేల కుటుంబాల్ని ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో మూడు మండలాల ఎంపీడీవో లు, ఎమ్మార్వో లు, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కందుల రమణ, వివిధ హోదాలలో నాయకులు, అదికారులు తదితరులున్నారు

## మాదిగ.మహామేళా(ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం)ను జయప్రదం చేయండి 7/7/25 ఒంగోలులో జరిగే "మాదిగలు అంబేద్కర్ వాదుల"ని నిరూపించండి

**-ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ పిలుపు**

అక్షర విజేత చిలువూరు:
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌ.శ్రీ . ఉసురుపాటి బ్రహ్మైఅనేతృత్వంలో ఈ నెల 7న ఒంగోలులో జరిగే చారిత్రక "మాదిగ మహామేళా" (ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం) ను జయప్రదం చేయాలని మాదిగజాతి ప్రజలకు ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ విద్యావేత్త న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలంలోని చిలువూరు, ఈమని %ఽ% దుగ్గిరాల గ్రామాల్లో ఆయన పర్యటించి "మాదిగ మహా మేళా" కరపత్రాలను మాదిగ ప్రజలకు పంపిణీ చేశారు.నాగరాజు మాదిగ మాట్లాడుతూ "మాదిగ మహా మేళా" కు వేలాదిగా మాదిగజాతి ప్రజలు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, నాయకులు, యువకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు మహిళలు వేలాదిగా పాల్గొని "మాదిగలు మనువాదులు మనువాదుల బానిసలు తొత్తులు కాదని ...సమాజంలో మన మనుగడకు కారణం, మన జీవితాలలో వెలుగులు నింపిన మహనీయులు అంబేద్కర్ వాదులని సమాజానికి చాటి చెప్పాలన్నారు. 3 దశాబ్దాల పైబడిన మాదిగల ఆత్మగౌరవ అస్థిత్వ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నిస్సిగ్గుగా తన స్వార్ధ ప్రయోజనాల కోసం మనువాద రాజకీయ పార్టీలకు తాకట్టు పెట్టాలని విఫలయత్నం చేస్తూ మాదిగజాతికి ద్రోహం చేస్తున్న మాదిగ మనువాదికి మాదిగ ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ జన్మ/పుణ్య క్షేత్రం ఈదుమూడి నుండి ఉద్భవించిన ఉద్యమ కెరటం మాదిగజాతి ముద్దు బిడ్డ, రాజీలేని అంబేద్కర్ వాది గౌ శ్రీ ఉసురుపాటి



బ్రహ్మయ్యా మాదిగ నాయకత్వంలో మాదిగ జాతి ఆత్మగౌరం ఔన్నత్యం అంబేద్కర్ వాదం సిద్ధాంతం తత్వం భావజాలం ద్విగుణీకృతం అయ్యేవిధంగా మాదిగ జాతి భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధం కావాలని నాగరాజు మాదిగ కోరారు.ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగ సమాఖ్య రాష్ట్ర నాయకులు నలుకుర్తి కోటేశ్వర రావు మాదిగ , కోడూరు అరవింద్ మాదిగ తదితరులు పాల్గొ నారు



## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం, మంగళగిరి

సహాయ కమీషనరు ఈవో సునిలు మంగళగిరి పట్టణములో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానమునకు సంబందించి ఎగువ, దిగువ సన్నిధులు శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయం (ఘాట్ రోడ్) నందు భక్తులచే సమర్పించబడిన కొబ్బరి కాయకలు మ్రొక్కబడుల హుండీలను ది. 05,07.2025 ఉదయం గం।।ల 9-00 లకు తెరచి లెక్కింపు నిర్వహించగా సదరు హుండీల యందు వచ్చిన మొత్తం ఈ క్రింది విధముగా కలదు.3 నెలల కాలంఎగువ సన్నిధి 25.52133-00 దిగువ సన్నిధి 30.57.173-00శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయం రూ.87.409-00 అన్నదానం 63,049-00,మొత్తం57.59.764-00 గతములో సదరు హుండీలను 3 నెలల కాలమునకు రూ 45,64,752-00 లు ఆదాయం. వచ్చియున్నది ప్రస్తుతం గతములో కంటే ప్రస్తుతం రూ. 11,95,012/- ఎక్కువ వచ్చియున్నాది. సదరు హుండీల లెక్కింపు కార్యక్రమము నందు శ్రీమతి డి.సుభద్ర, సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి, శ్రీ జగన్నధస్వామి మరియు శ్రీ ఆంజనేయస్వామి మరియు శ్రీ నేకంటేశ్వరస్వామి, వారి దేవస్థానములు, లాలాపేట, గుంటూరు వారు పర్యవేక్షించియున్నారు.

# కెఎల్ యులో 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం.

**పూర్వ విద్యార్థులతో కెఎల్ యు రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్.శ్రీకావ్య తదితరులు.**



అక్షర విజేత వడ్డేశ్వరం:
కెఎల్ యూనివర్శిటీలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశాన్ని శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. 2001-2005సంవత్సర కాలంలో చదువుకున్న చదువుకున్న విద్యార్థులంతా సరిగ్గా 20 ఏళ్ల తరువాత తమ స్నేహితులను కలుసుకుని ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. కెఎల్ యూనివర్శిటీ పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్.శ్రీకావ్య అద్వర్యంలో ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ చదివుకుని ఎన్నో ఉన్నత శిఖరాలను అధిగమించి, తిరిగి ఇక్కడ కలుసుకునేలా చేసిన కెఎల్ యూనివర్శిటీకి వారు ధన్యవాదాలు తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎఫ్ ఇడి ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్య , కో కన్వనర్ కె.సోని లు పూర్వవిద్యార్థులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ తమ ముందు విద్యార్ది స్థాయి నుండి భవిష్యత్తులో స్థిరపడి, జీవితంలో ఎంతో ఎత్తుకి ఎదిగిన తమ విద్యార్థులను తిరిగి కలుసుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందుతుందో దానికిఅనుగుణంగా కెఎల్ యూనివర్శిటీ కూడా దిన దినాభివృద్ధి చెందిందనిపూర్వ విద్యార్థులు గొప్పగా చెప్పుకున్నారు. యూనివర్శిటీ ప్రాంగణంలోకి అడుగుపెట్టగానే విద్యార్థులు కెఎల్ యూనివర్శిటిలో పచ్చదనం, పరిశుభ్రత, ఆధునిక కట్టడాలు చూసి ఒకింత విస్మయానికి గురయ్యారు. తాము చదువుకున్న రోజులకి, ఇప్పటికి జరిగిన కెఎల్ యు



అభివృద్ధిని చూసి కొనియాడారు. కెఎల్ యులో ప్రతీ ఏడాది పాసవుతున్న విద్యార్థులకు కూడా అవసరమైన సమయాలలో సహకారం అందించాలని పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్.శ్రీకావ్య కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, ఈసిఈ విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుమన్, కన్వీనర్ డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్య , కో కన్వనర్లు కె.సోని, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పిహెచ్సిని తనిఖీ చేసిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి.





అక్షర విజేత,అనంతగిరి:
అనంతగిరి మండలం లుంగపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని శనివారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కమల ఆకస్మిక సందర్శించారు.డాక్టర్ కమల లొంగుపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిజిస్టర్, ఇమ్యునైజేషన్ రిజిస్టర్స్ తనిఖీ చేసారు. అనంతరం హాస్పిటల్ సేవలు పొందుతున్న బాలింతలతో మాట్లాడారు. హాస్పిటల్లో సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగితెలుసుకున్నారు, పీహెచ్సి లో ఉన్న లోటుపాట్లు గురించి వైద్యాధికారిని అడిగారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజు భార్గవి,ఫార్మాసిస్ట్ సింహాద్రి, హాస్పటల్ సిబ్బంది, స్టాఫ్ నర్సు పాల్గొన్నారు.

## ఎయిమ్స్‌లో 13 మంది విద్యార్థులపై చర్యలు

**మంగళగిరిలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)లో ర్యాగింగ్ కు పాల్పడిన 13 మంది విద్యార్థులపై చర్యలు తీసుకున్నట్లు ఎయిమ్స్ అధికార ప్రతినిధి డాక్టర్ వంశీ కృష్ణారెడ్డి చెప్పారు.**

అక్షర విజేత మంగళగిరి:
ఎయిమ్స్ లో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ర్యాగింగ్ కు పాల్పడినవారిని ఆరు నెలల నుంచి ఏడాదిన్నరపాటు సస్పెండ్ చేయడంతోపాటు ఒక్కొక్కరికి రూ.25వేలు జరిమానా కూడా విధించనట్లు తెలిపారు. ఆ విద్యార్థులను వసతి గృహం నుంచి పూర్తిగా బహిష్కరించినట్లు చెప్పారు. సస్పెన్షన్ కాలం పూర్తి అయిన తర్వాత కూడా వారు హాస్టల్ లో ఉండే అవకాశం లేదన్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిపారు. ఈ ర్యాగింగ్ పై ఇతరత్రా ఆరోపణలను ఆయన ఖండించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వారి పేర్లు బయటకు చెప్పడంలేదన్నారు



# ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా**

అక్షర విజేత మండపేట
దేశ చరిత్రలో ఆదర్శ ఉద్యమ కారుడిగా గుర్తింపు తెచ్చుకున్న మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఈ నెల 7న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,మండపేటలో నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్రవ్యవస్థాపకుడు బుంగ సంజయ్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దూలి జయరాజు మాదిగ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ తెలిపారు.మండపేట బాబు అండ్ బాబూ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ నెల 7న కృష్ణ మాదిగ పుట్టిన రోజుతో పాటు ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కూడా నిర్వహించనున్నట్లు చెప్పారు.ఆ రోజు జెండా ఆవిష్కరణ, భారీ ర్యాలీ,రక్తదాన, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్,మాజీ మంత్రి కే.ఎస్ జవహర్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నట్లు చెప్పారు.సమావేశంలో కౌన్సిలర్ సవరపు సతీష్,డోకుబుర్ర రాజబాబు,గాలింకి నాగేశ్వరరావు, మోరంపూడి సూరిబాబు,బొమ్ము గంగాధర్ తదితరులు పాల్గొన్నారు



## స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలి అదానీతో జరిగిన

# విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలి

**నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్లను కార్పొరేట్ వ్యక్తుల ప్రయోజనాల కోసమే దేశవ్యాప్తంగా అమలు చేస్తుంది**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్**

**మంగళగిరి పట్టణంలోని గండాలయ పేటలో గల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నాయకులు**

అక్షర విజేత మంగళగిరి:
అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మంగళగిరి పట్టణంలోని గండాలయ పేట వద్దగల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద స్మార్ట్ మీటర్లను పగలగొట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జంగాల మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు తగ్గించి, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను జంగాల హెచ్చరించారు. అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని కానీ రద్దు చేయలేదని జంగాల విమర్శించారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఆదానితో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్ల పాటు దాదాపు లక్ష పదివేల కోట్ల రూపాయల భారం ప్రజల పడుతుందని ఈ ఒప్పందాలపై ఎన్డీఏ ప్రభుత్వం కనీసం నోరు మెదపడం లేదని కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రధానికి సంపద దోచు పెట్టేందుకే కనీసం సమీక్ష కూడా చేయడం లేదని ఆయన విమర్శించారు. అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలని జంగాల డిమాండ్ చేశారు స్మార్ట్ మీటర్లు బిగించటానికి వస్తే వాటిని పగలగొట్టాలని జంగాల పిలుపునిచ్చారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ లు మాట్లాడుతూ విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరిట కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ అదానికి లాభాలు చేకూర్చే విధంగా విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాడని వారు మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేదవారి నడ్డి విరుస్తున్నారని వారు విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపుదాలను వారు తీవ్రంగా వ్యతిరేకించారు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు అడ్డుకోవాలని, అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, సిపిఐ నాలుగో వార్డు శాఖ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, సిపిఐ సీనియర్ నాయకులు





పిల్లలమర్రి నాగేశ్వరరావు, జవ్వాది సాంబశివరావు, పంతగాని మరియదాసు, ఎస్.కె మదీనా, బత్తూరి మోహనరావు, చేబ్రోలు రంగ, ఆకురాతి శ్రీనివాసరావు, ఆర్దల వెంకట్రామయ్య, వల్లభాపురం నాగేశ్వరరావు, దొడ్డి ఈశ్వరరావు, కోడూరు లెనిన్, గంజి పట్టాభి, గోలి వెంకటేశ్వరరావు, బేగ్, సందు పట్ల భూపతి, బాపనపల్లి వెంకటేశ్వరరావు, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ చార్జీలు పెంచితే ఉద్యమిస్తాం

**-ప్రభుత్వానికి సిపిఐ హెచ్చరిక**

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: స్మార్ట్ మీటర్లు , ట్రూ అప్ ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు పెంపుపై ప్రభుత్వం పునరాలోచించుకోవాలని లేనిపక్షంలో వీధి పోరాటాలకు సైతం వెనుకాడబోమని సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు హెచ్చరించారు. విద్యుత్తు చార్జీల పెంపును నిరసిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు సిపిఐ తాడేపల్లిగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వారు శనివారం నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని నిలిపివేయాలని, అదానీతో సోలార్ విద్యుత్ ఒప్పందం రద్దు చేయాలని, ట్రుఅఫ్ ఛార్జీలు రద్దు చేయాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ పెరుగుతున్న విద్యుత్ చార్జీలు ప్రజలకు షాక్ లు కొడుతున్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 4 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి కోట్లాది రూపాయల భారం ప్రజలపై మోపారని నిప్పులు చెరిగారు. ఆదానీ విద్యుత్ ఒప్పందం వల్ల వచ్చే పాతికేళ్లు నెల నెలా ప్రజలు అదనంగా డబ్బు కట్టాల్సిందే నని దీనిపై పునరాలోచించాలని ఆయన కోరారు.

ఒక్కో స్మార్ట్ ర్ట్ మీటరుకు 18 వేలు ఖర్చవుతోందని దీన్ని ఎవరిపై రుద్దుతారని ప్రశ్నించా రు. నెలా నెలా ఇచ్చే విద్యుత్ బిల్లులో స్మార్ట్ మీటర్లు బిల్లులు సైలెంట్ గా కలిపేస్తున్నారని ఆయన ఆరోపించారు. స్మార్ట్ మీటర్లతో కరెంట్ యూనిట్లు రెండు, మూడు రెట్లు అదనంగా నమోదవుతాయని, వాటిని బిగిస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. అనంతరం సబ్ స్టేషన్ సిబ్బంది బి.హనుమంతు, ఎ.వి.వి.సత్యనారాయణలకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాగరాజు వర్మ, నాగరాజు నాగలక్ష్మి, ఎస్.వరలక్ష్మి, ఎస్.భవాని, కె.లక్ష్మి, కె.పోలమ్మ జి.రాంబాబు పాల్గొన్నారు.

# కార్డియాలజీ విభాగంలో కొత్త సేవలు ప్రారంభం







అక్షర విజేత మంగళగిరి:
కార్డియాలజీ విభాగంలో కొత్త సేవలు ప్రారంభం 7%ష్ట్ర% జనరేషన్ బై-ప్లేన్ క్యాత్ ల్యాబ్ మరియు %uమీ% మెషిన్ ఈరోజు గౌరవనీయులైన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %ఐ జజూ% ప్రొఫెసర్ (డాక్టర్) అహంతెం శాంతా సింగ్ ప్రారంభించారు. అత్యాధునిక బ్యాడ్మింటన్ కోర్టును కూడా ప్రారంభించారు.

**7thజనరేషన్ బై-ప్లేన్ క్యాత్ ల్యాబ్:**
ఆంధ్రప్రదేశ్ %ఐ% పొరుగు రాష్ట్రాల ప్రజలకు గుండె సంరక్షణ, న్యూరోవాస్కులర్ ఇంటర్వెన్షన్స్ సేవలు మరియు సంక్లిష్ట ఎండోవాస్కులర్ సేవలు గణనీయంగా మెరుగుపరిచే అత్యాధునిక ఇంటర్వెన్షనల్ ఇమేజింగ్ ప్లాట్ ఫామ్ అయిన 7%ష్ట్ర% జనరేషన్ అజురియన్ బైప్లేన్ క్యాత్ ల్యాబ్ సిస్టమ్ యొక్క సేవలను ప్రారంభించినట్లు %ూ××మీ% మం గళగిరి గర్వం గా ప్రకటిం చింది. అజురియన్ ట్రైప్లేన్ వ్యవస్థ ఇమేజ్-గైడెడ్ థెరపీలో సాంకేతిక పురోగతిని సూచిస్తుంది. అసమానమైన ఇమేజ్ స్పష్టత, రియల్-టైమ్ 3%ఐ% నావిగేషన్ మరియు ఆధునాతన సాఫ్ట్ వేర్ ఇంటిగ్రేషన్ ను అందిం చటమే కాకుండా రోగులకు మరియు వైద్యులకు రేడియేషన్ ఎక్స్ పోజర్ ను తగ్గిస్తుంది. ఈ సేవలు ప్రారంభించటంతో ఎయిమ్స్ మంగళగిరి, ఈ ప్రాంతానికి అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ సాంకేతికతను అం దించడం లో, నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. రోగులు అత్యాధునిక కార్డియాక్ మరియు న్యూ రోవాస్కు లర్ విధానాల కోసం ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన అవసరాన్ని తగ్గిస్తుం ది. రోగులకు మరియు విస్తృత వైద్య సమాజానికి ప్రయోజనం చేకూర్చటమే ప్రధమ లక్ష్మణ దాదాపు రూ. 11 కోట్ల ఖరీదు చేసే అజురియన్ జైప్లెన్ వ్యవస్థ, సాధారణ మరియు సంక్లిష్టమైన ఇంటర్వెన్షన్స్ సేవలకు కలిగించే ఒక పరివర్తన- వీటిలో కరోనరీ యాం జియోప్లాస్టీ, పుట్టుకతో వచ్చే గుండె జబ్బుల వైద్యం, స్ట్రక్చరల్ హార్ట్ ప్రొసీజర్లు మరియు



ఎలక్ట్రోఫిజియోలాజికల్ అధ్యయనాలు ఉన్నాయి. గౌరవనీయు లైన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %ఐ జజూ% ప్రొఫెసర్ (డాక్టర్) అహం తెం శాంటా సింగ్ మాట్లాడుతూ. ఈ అధునాతన వ్యవస్థ మా సంస్థను హృదయ నాళ సంరక్షణలో ముం దంజలో ఉంచుతుం దని అన్నారు. ఇది మా రోగులకు భద్రత, ఖచ్చి తత్వం మరియు ఫలితాలను మెరుగుపరుస్తూ ప్రపంచ స్థాయి రోగనిర్ధారణ మరియు ఇంటర్వెన్షనల్ సేవలను అందిం చడానికి మాకు వీలు కల్పిస్తుంది.

**ట్రెడ్ మిల్ టెస్ట్ (TMT) యంత్రం**
నివారణ మరియు రోగ నిర్ధారణ గుండె సంరక్షణను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగులో, %ూ××మీ% మంగళగిరి తన కార్డియాలజీ విభాగంలో నేడు అత్యాధునిక ట్రెడ్ మిల్ టెస్ట్ (%uమీ%) యం త్రాన్ని ఏర్పాటు చేసిం ది. ఈ నాన్-ఇన్వాసివ్ డయా గ్నస్టిక్ సాధనం కొరోనరీ ఆర్టరీ వ్యాధి (%జూణ%) ని ముందస్తుగా గుర్తించడంలో మరియు గుండె ఫిట్ నెస్ మరియు వ్యాయామ సహనాన్ని అంచనా వేయడంలో కీలక పాత్ర పోషిస్తుం ది. ఒత్తిడి పరీక్ష లేదా వ్యా యామ %జుజ+% అని కూడా పిలువబడే %uమీ%. కార్డియాలజిస్టులు శారీరక ఒత్తిడిలో గుండె పనితీరును అంచనా వేయడానికి అనుమతిస్తుంది. ఇస్కీమిక్ గుండె జబ్బులు, లయ రుగ్మతలు మరియు వ్యాయామం -ప్రేరిత లక్షణాలను సకాలంలో నిర్ధారించడం లో మరియు నిర్వహిం చడంలో సహాయ పడుతుంది.

బ్యాడ్మింటన్ కోర్టు:
ఎయిమ్స్ మంగళగిరిలోని అందరు విద్యార్థులు మరియు సిబ్బంది ఆరోగ్యకరమైన, చురుకైన జీవనశైలి వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తూ, ఫిట్ నెస్, క్రీడా స్ఫూర్తి మరియు సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి హాస్టల్ ప్రాంగణానికి సమీపంలోని క్రీడా సముదాయంలో నాలుగు కోర్టులతో కూడిన అత్యాధునిక బ్యాడ్మింటన్ కోర్టు సముదాయాన్ని ప్రారంభించారు. విద్యార్థులు మరియు సిబ్బంది కోసం ఈ సౌకర్యం బాస్కెట్ బాల్ కోర్టు, రెండు టెన్నిస్ కోర్టులు %ఐ% క్రికెట్ కమ్ ఫుట్ బాల్ మైదానాన్ని కలిగి ఉన్న ఇప్పటికే ఉన్న ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు అదనంగా ఉంది.

# ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం

**-జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్**



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో వైద్యులు అందజేస్తున్న సేవలో ప్రశంసనీయమని జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఆయన సందర్శించా రు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్య పరిరక్షణకు పలు చర్యలు తీసుకుందన్నారు. ప్రజలకు సేవలు అందించే వైద్యుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఆసుపత్రిలో ఏదైనా సంఘటన చోటుచేసుకున్న పుడు నిజ నిర్ధారణ చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలన్నారు. రోజు అధిక సంఖ్యలో రోగులను పరీక్ష చేయడం వలన వైద్యులు వారి వృత్తిలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటారన్నారు. ప్రస్తుతం వైద్యుల కొరత ఉన్నప్పటికీ ప్రస్తుతం ఉన్న వైద్యులు రోగులకు ఇటువంటి ఇబ్బంది కలగకుండా సేవలు అందజేస్తున్నారు అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడే వైద్యులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ కీర్తి, వర్తనపల్లి కాశీ, తోట రాజా, పాలూరి వెంకటేశ్వరరావు, అడబాల నారాయణమూర్తి, పుల్ల బాబి, చాపల రమేష్, కాళ్ల గోపికృష్ణ, నీలిపాల దినేష్, బడుగు పెద్ద, మద్దాల మణికుమార్, ముఖేష్, యంట్రపాటి రాజు, పెంట రాజేశ్వరి, ఎర్ర శీను, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిఓ నెంబర్ 51 ప్రతులను దగ్ధం
-

**-హైడ్రో పవర్ ప్రాజెక్టుల అనుమతులు రద్దుచేయాలి.!**

**-ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్.**

అక్షర విజేత, అల్లూరిజిల్లా, హుకుంపేట:
అనంతగిరి మండలంలోని పెదకోటలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన జి ఒ నెంబర్ 51ని రద్దు చేయాలని, ఆదివాసీ గిరిజన సంఘం, హుకుంపేట మండల కమిటి ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జి వో పత్రాలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాల్దేవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఆదివాసుల ప్రత్యేక హక్కులు, చట్టాలను తుంగలో తొక్కి 5వ షెడ్యూల్ ప్రాంతంలో గల అనంతగిరి మండలం పెదకోట గ్రామంలో హైడ్రో పవర్



ప్రాజెక్టు నిర్మాణానికి అదానీ కంపెనీకి అనుమతులు మంజూరు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రభుత్వం తక్షణమే అనుమతులు వెనక్కి తీసుకోవాలని, ఏకపక్షంగా, దొడ్డిదారిన తీసుకువచ్చిన జి ఒ నెంబర్ 51 రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వం తీవ్రపరిణామలను ఎదుర్కోక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష కార్యదర్శులు,పి.సోమన్న,టి క్రిష్ణరావు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి లక్ష్మణరావు. వైస్ ఎంపీపీ ఎస్. కొండలరావు సంఘ నాయకులు పి లింగమూర్తి, కె ఆనంద్ కుమార్ కె అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# 2200 పాఠశాలలో బేస్ లైన్ ఎగ్జామ్





**-గిరిజన సంక్షేమ శాఖ డి డి ఎల్.రజని**

అక్షర విజేత,పాడేరు:
అల్లూరి జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశాల మేరకుజిల్లా వ్యాప్తంగా 2200 పాఠశాలల్లో విద్యార్థులకు శనివారం బేస్ లైన్ ఎగ్జామ్ నిర్వహించారు. విద్యార్థులు విద్యా ప్రమాణాలు పరిశీలించి ఎబిసిడి లుగా విభజించి విద్యా ప్రమాణాలు మెరుగుపరుస్తారు. ట్రైనీ కలెక్టర్ కె. చిరంజీవి నాగ వెంకట సాహిత్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్ .రజని పాడేరు మండలంలోని గిరిజన సంక్షేమ ఇంగ్లీషు మీడియం పాఠశాల, తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల, ఎం. బొడ్డాపుట్టు జిపి ఎస్ పాఠశాల, దూరు వీది ఎంపిపి పాఠశాలలో జరుగుతున్న బేస్ లైన్ పరీక్షలను తనిఖీ చేసారు. ఎం. బొడ్డాపుట్టు పాఠశాల విద్యార్థుల కలసి మధ్యాహ్నం భోజనం చేసారు. పరీక్షా పత్రాల మూల్యంకను సక్రమంగా చేసి విద్యార్థుల స్థాయిలను గుర్తించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు

# నాసిరకంగా జాతీయ రహదారి పనులు

## చిన్న పాటి వర్షాలకే బీటలు వారిని జాతీయ రహదారి




అక్షర విజేత,అల్లూరి జిల్లా, హుకుంపేట:
హుకుంపేట ప్రధాన రహదారి కి అనుకుని వున్నా నూతన జాతీయ రహదారి నిర్మాణం నాసిరకంగా ఉందని బీజేవైఎం అరకు పార్లమెంట్ నాయకులు ధ్వజమెత్తారు, శనివారం బీజేవైఎం నాయకులు జాతీయ రహదారి నీ పరిశీలించారు, అనంతరం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాన్ని జాతీయ రహదారులతో అభివృద్ధి చెయ్యాలని కేంద్రం లో నరేంద్ర మోదీ నేతృత్వం లోని భారత ప్రభుత్వం అరకు నుంచి రాజమండ్రి మీదుగా భద్రచలం వరకు జాతీయ రహదారి నిర్మాణం కోసం కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిందన్నారు,అధికారుల పర్యవేక్షణ లోపంగా సంబంధిత గుత్తేదారు హుకుంపేటకు అనుకున్న వున్నా జాతీయ రహదారినీ నాణ్యత లోపంగా నిర్మించారాని ఆరోపించారు, ఇటీవల కురిసిన చిన్న పాటి వర్షాలకే చాలా చోట్ల రోడ్డు బీటలు వారిందని తెలిపారు, క్వాలిటి కంట్రోల్ అధికారులు ఈ జాతీయ రహదారి నిర్మాణం ను ఒక్కసారి అయినా పరిశీలించారా అనీ ప్రశ్నించారు, జిల్లా కలెక్టర్ స్పందించి నాణ్యత ప్రమాణాలు పాటించని గుత్తేదారు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేని పక్షం లో జాతీయ రోడ్డు, భవన నిర్మాణ శాఖ మంత్రిత్వ శాఖకు పిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండ బాబు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లోరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ డే విజయవంతం చేయాలి

**ఈనెల 10వ తేదీన మెగా పేరెంట్స్ డే**

**పాఠశాలలకు రూ.61 లక్షల నిధులు విడుదల**

**పండగ వాతావరణంలో మెగా పేరెంట్స్ డే**

**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**

అక్షర విజేత,పాడేరు:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా తలిదండ్రుల దినోత్సవం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. మెగా పేరెంట్స్ డే, తల్లికి వందన అమలుపై శనివారం కలెక్టరేట్ లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10 తేదీన 2900 పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే నిర్వహిస్తున్నామని స్పష్టం చేసారు. జిల్లా లో 1.07 లక్షల మంది విద్యార్థులు ఉన్నారన్నారు. 2900 పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే నిర్వహణకు రూ.61 లక్షల 11 వేల నిధులు పాఠశాలలకు విడుదల చేసామన్నారు. అన్ని యాజమాన్యాల ప్రభుత్వ పాఠశాలలు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ప్రవేటు పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే నిర్వహిస్తున్నామని చెప్పారు. పాఠశాలలను సుందరంగా అలంకరించి విద్యార్థుల తలిదండ్రులను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి పండగ వాతా వరణంలో పేరెంట్స్ డే జరుగుతుందన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి తగిన సామర్థ్యాలపై చర్యలు చేపట్టామని చెప్పారు. విద్యార్థుల విద్యా తలిదండ్రుల చర్చించడం జరుగుతుందన్నారు. తలిదండ్రుల దినోత్సవం నిర్వహణలో పాఠశాల మేనేజ్ మెంట్ కమిటీ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రతీ మండలాలనికి పేరెంట్స్ డే నిర్వహణకు మండల ప్రత్యేకాధికారులను నియమించామని చెప్పారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి పాఠశాలల్లో రాష్ట్రీయ స్వాస్థ్య కార్యక్రమాలు అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. బాలికల రక్షణ, సైబర్ క్రైమ్, ఆరోగ్యం, డ్రగ్స్ వద్దు బ్రో, గంజాయి నిర్మూలనపై అవగాహన కల్పిస్తారన్నారు. తల్లికి వందానం ప్రోత్సాహకాన్ని మొదటి విడతలో 1లక్ష 56 వేల 182 మంది విద్యార్థులకు 1 లక్ష 52 వేల,053 మంది తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఆధార్ నంబర్లు, బ్యాంకు ఖాతాలు సక్రమంగా లేనివారికి సరిచేసి రెండవ దశలో ఈనెల 10వ తేదీన తల్లికి వందనం జమ చేయడం జరుగుతుందన్నారు. మెగా పేరెంట్ మీట్లో రగవల్లులు, క్రీడలు నిర్వహిస్తారని చెప్పారు. అదే విధంగా జరుగుతుందని అన్నారు.

లక్ష మొక్కలు నాటడం

ఆకాంక్ష జిల్లాకు రూ. 10 కోట్ల నిధులు విడుదల

అల్లూరి సీతారామ రాజు ఆకాంక్ష జిల్లా కావడం వలన నీతి ఆయోగ్ రూ.10 కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు. ఆయా నిధులను విద్యాభివృద్ధికి వ్యయం చేస్తామన్నారు. జిల్లాలో ఐదు మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేసి వాలీబాల్, కబడ్డీ, ఆర్చరీ, అథ్లెటిక్స్, రెజ్లింగ్ తదితర క్రీడలలో శిక్షణ అందిస్తామన్నారు. ప్రత్యేకంగా ఫిజికల్ డైరెక్టర్లను, వ్యాయామ ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు క్రీడల్లో తగిన శిక్షణ అందించి జాతీయ, అంతార్జాతీయ క్రీడలల్లో పాల్గొని పతకాలు సాధించే




విధంగా విద్యార్థులకు శిక్షణ అందిస్తామన్నారు. గతంలో మాదిరిగా సూపర్ 50 తరగతులు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి శిక్షణ అందిస్తామన్నారు. మనబడి మన భవిష్యత్తు కింద భవనాలు లేని 436 పాఠశాల గుర్తించి రూ.56 కోట్లతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదించామని అన్నారు. ప్రస్తుతం అత్యవసరంగా మండలానికి మూడు పాఠశాలలను ఎంపిక చేసి మరమ్మతులు చేయడానికి చర్యలు చేపట్టామని చెప్పారు. ఆశ్రమ పాఠశాలల్లో వసతి, నాణ్యమైన భోజన సదుపాయాలు, వైద్య సేవలు, విద్యా ప్రమాణాలు పర్యవేక్షణకు ఐటిడిఏ మోనటరింగ్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేసారు. వారపు సంతల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయిస్తామని అన్నారు.

# భూ ఆక్రమణలు తొలగింపు పక్కాగా జరగాలి

## -జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆదేశం

అక్షర విజేత,పాడేరు:
ప్రభుత్వ భూముల ఆక్రమణలనుపక్కాగా తొలగించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి తాహశీల్దారులు, ఎంపిడి ఓల తో భూ ఆక్రమణలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టుకేసుల విషయంలో కోర్టు ఆదేశాల మేరకు వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ భూములు, బంజరు భూములు, నీటి వనరుల ఆక్రమణలను తొలగింపు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆక్రమణదారులకు ముందుగా ఫారం 6, ఫారం 7 నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆక్రమణల తొలగింపు చర్యలకు జిల్లా కలెక్టర్ లేదా సబ్ కలెక్టర్ల అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేసారు. ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగిస్తామని ముందుకు వచ్చారని ఆమేరకు క్షేత్ర స్థాయిలో పనులు జరగడం లేదన్నారు. తల్లికి వందన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఈనెల 10 వతేదీన అన్ని యాజమాన్య ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించడం జరుగుతోందన్నారు. మెగా పేరెంట్సు మీట్లో ఎంపిడి ఓలు, తాహశీల్దారులు పాల్గొని విజయవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థుల తలిదండ్రులను మెగా పేరెంట్స్ మీట్లోఈ సమావేశంలో డి ఆర్ ఓ కె. పద్మలత, 22 మండలాల తాహాశీల్దారులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా జరగాలి

## -జిల్లా పంచాయతీ అధికారి శాంతకుమారి.

కడియం, ౧
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం సక్రమంగా జరిగేందుకు అందరూ కృషి చేయాలని తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ అధికారి శాంతకుమారి సూచించారు. కడియం మండలం మాధవరాయుడుపాలెం, వేమగిరి, కడియపుసావరం గ్రామాలలో ఆమె పర్యటించారు. పలువురు ఇంటికి వెళ్లి చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. తడి పొడి చెత్త వేర్వేరుగా సేకరించేందేకు ఇంటి యజమానులు సహకరించాలని కోరారు. అలాగే పారిశుధ్య కార్మికులు ఈ చెత్త సేకరణ ఏవిధంగా చేపడుతున్నారు అనే దానిపై కూడా ఆమె ఆరాతీశారు. ఎక్కడ సక్రమంగా చెత్త సేకరణ జరగకపోయినా సంబంధిత ఉద్యోగులు, అధికారులపై చర్యలు తీసుకుంటామని డిపిఓ శాంతకుమారి హెచ్చరించారు. ఆమె వెంట కడియం డిప్యూటీ ఎంపీడీవో అయినవిల్లి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు



# పెంపుడు శునకాలకు రేబిస్ నిరోధక టీకాలు

## జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వి. జయరాజు



అక్షర విజేత,పాడేరు:
ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఈనెల 6 వ తేదీన పెంపుడు శునకాలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వి జయరాజు శనివారం ఒక ప్రకటనలో తెలియ జేసారు. జిల్లాకు 3600 రేబిస్ వ్యాక్సిన్ డోసులను ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. అన్ని మండల కేంద్రాలలో ఉన్న పశువుల ఆసుపత్రులకు రేబీస్ డోసులు పంపిణీ చేసామన్నారు. పెంపుడు శునకాలు ఉన్న యజమానులు పశువుల ఆసుపత్రులకు తమ శునకాలను తీసుకుని వచ్చి రేబిస్ టీకాలు వేయించాలని కోరారు. అవకాశాన్ని శునకాలను పెంచుతున్న యజమానులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన ఎటీడబ్ల్యూఓ




అక్షర విజేత,అనంతగిరి:
అనంతగిరి మండలంలోని మారుమూల జీనబాడు, పినకోట పంచాయతీలలో ఆశ్రమ పాఠశాలలను అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసరావు శనివారం సందర్శించారు.అనంతరం స్కూల్ లో నిర్వహిస్తున్న బేస్ లైన్ అసిస్మెంట్ టెస్ట్ ను పరిశీలించారు.విద్యార్థులతో మాట్లాడారు, పాఠశాలకు కావాల్సిన సౌకర్యాలు, సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జీనబాడు, పినకోట హెచ్ఎంలు, మల్లేశ్వరి,సోంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి 50 వేల 116 రూపాయలు విరాళం అందజేసిన మక్కెన రమేష్ కుటుంబ సభ్యులు

గుడ్లూరు,
శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ కమిటీకి మక్కెన కోటయ్య ధర్మపత్ని రమణమ్మ ,కుమారుడు రమేష్ బాబు, ధర్మపత్ని ప్రశాంతి ,వారి కుమారుడు,కుమార్తె దేవస్థానం పునర్నిర్మాణానికి 50వేల 116 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ నీలకంటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

# రెండవ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు

కందుకూరు
సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు శనివారం కందుకూరు 2 వార్డు సుపరిపాలనలో నాలుగవ రోజు కార్యక్రమము మొదలు పెట్టడం జరిగినది. సంవత్సరం పాలన యొక్క పనితీరు గురించి వివరించి ప్రజాభిప్రాయం సేకరించి నమోదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, వార్డు నాయకులు,బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు

# మండలప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను అభివృద్ధి చేస్తాను అని హామీ.... ఎమ్మెల్యే

కావలి,
నెల్లూరు జిల్లా,దగదర్తి మండలం తురిమెర్ల గ్రామం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో సందడి చేసిన కావలి శాసనసభ్యులు,దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి..ఎమ్మెల్యేకు రోజా పువ్వు ఇచ్చి ఘన స్వాగతం పలికిన విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు..విద్యార్థులను తల్లికి వందనం అందరికీ వచ్చిందా అని అడిగిన ఎమ్మెల్యే..వచ్చింది సార్ అని ఎమ్మెల్యే కి సమాధానం చెప్పిన విద్యార్థులు..రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కి, లోకేష్ బాబు,ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన విద్యార్థులు...స్కూల్ ప్రాంగణాన్ని పరిశీలించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే. విద్యార్థులు సంతోషము వ్యక్తంచేశారు

# మానవత్వం చాటుకున్న సీఐ విద్యాసాగర్



ఆలమూరు, : రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఒక వ్యక్తిని హుటాహుటీన ప్రైవేటు ఆస్పత్రికి తరలించి రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్.విద్యాసాగర్ మానవత్వం చాటుకున్న సంఘటన ఆలమూరులో జరిగింది. 216 ఏ జాతీయ రహదారిలోని ఆలమూరు గౌతమీ గోదావరి వంతెనపై నాలుగు చక్రాల వాహనం ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో అటువైపు వెళుతున్న సీఐ విద్యాసాగర్ ఈ ప్రమాద దృశ్యం కంటపడింది. హుటాహుటీన గాయపడ్డ ఆవ్యక్తిని సాటి వాహనదారుల సాయంతో తన జీప్‌లో ఎక్కించుకుని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స చేయించిన అనంతరం గాయపడిన వ్యక్తిని పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం గ్రామానికి చెందిన తేతలి దుర్గాప్రసాద్‌రెడ్డిగా గుర్తించారు. సేకరించిన వివరాల ద్వారా బంధువులకు సమాచారాన్ని అందించి మెరుగైన వైద్యం అందించేందుకు సహకరించారు. అలాగే గత జూన్ 13న ఈవంతెనపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకోబోతున్న మహిళను రక్షించి కుటుంబసభ్యులకు అప్పగించారు.